


Regd.No : AP-03-0000025

# సింహగర్జన

www.simhagarjana.com




ప్రచురణ : పిఠాపురం సంపుటి : 2 సంచిక : 660 ఎడిటర్ : డా. సునీల్ కుమార్ యాండ్ర శుక్రవారం13 ఫిబ్రవరి 2026 పేజీలు : 4 వెల : అమూల్యం

# ట్రిపుల్ ఐటీల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పిస్తాం

## అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్

-రాష్ట్రంలోని ట్రిపుల్ ఐటీల్లో శాశ్వత సౌకర్యాలు కల్పిస్తామన్న మంత్రి లోకేశ్

-కేంద్ర ప్రభుత్వ 'సాస్కీ' పథకం ద్వారా నిధుల సమీకరణకు ప్రయత్నాలు

-నాలుగు క్యాంపస్‌ల శాశ్వత భవనాలకు అవసరమైన నిధుల వివరాలు వెల్లడి

-పుట్టపర్తిలో కొత్త ట్రిపుల్ ఐటీ ఏర్పాటుపై సీఎంతో చర్చిస్తామని హామీ

-విద్యార్థులు చేరిన క్యాంపస్‌లోనే చదువు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని వెల్లడి



రాష్ట్రంలోని నాలుగు ట్రిపుల్ ఐటీ (ఆర్జీయూకేటీ) క్యాంపస్‌లలో పూర్తిస్థాయి, శాశ్వత మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. శాసనసభలో దీనిపై మాట్లాడిన ఆయన, ఈ క్యాంపస్‌ల అభివృద్ధికి అవసరమైన నిధుల సమీకరణ కోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని తెలిపారు.

నిధుల కోసం ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రితో చర్చలు జరిపామని లోకేశ్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన 'సాస్కీ' పథకం ద్వారా నిధులు రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఇందుకోసం డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టులు (డీపీఆర్‌లు) సిద్ధం చేస్తున్నామని, తద్వారా కేంద్రం నుంచి వీలైనంత ఎక్కువ నిధులు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు

## ట్రిబ్యునల్స్ ద్వారా రాష్ట్రాల మధ్య నదీ జల వివాదాల పరిష్కారానికి కేంద్రం చర్యలు

- కృష్ణ ట్రిబ్యునల్-II ద్వారా ఏపీ, తెలంగాణ ల మధ్య వివాదాల పరిష్కారానికి సహకారం

- ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రశ్నకు బదులిచ్చిన కేంద్రమంత్రి



కాకినాడ, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 12 : దేశంలో పలు రాష్ట్రాల మధ్య నెలకొన్న నదీ జల వివాదాల పరిష్కారానికి చర్చలు,చట్టం ప్రకారం చర్యలు చేపడతామని, చర్చలు విఫలమైతే ట్రిబ్యునల్స్ ద్వారా వివాదాలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర జల శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి తెలిపారు. రాష్ట్రాల మధ్య నెలకొన్న నదీ జల వివాదాల పరిష్కారానికి కేంద్రం తీసుకుంటున్న చర్యలు, ట్రిబ్యునల్స్ పనితీరుపై గురువారం కాకినాడ పార్లమెంట్ సభ్యుడు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం దేశంలో పలు రాష్ట్రాల మధ్య నెలకొన్న నదీ జల వివాదాల పరిష్కారానికి రవి బియస్ వాటర్ ట్రిబ్యునల్, మహాదయి ట్రిబ్యునల్, మహానది ట్రిబ్యునల్ తో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నెలకొన్న కృష్ణా నది జల వివాదాలు పరిష్కారానికి కృష్ణ వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్ -×× ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత వివాదం న్యాయస్థానం పరిధిలో ఉందని, ట్రిబ్యునల్ పదవీ కాలాన్ని ఈ ఏడాది జులై వరకు పొడిగించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రాల మధ్య జల వివాదాల కారణంగా ఆర్థిక, వ్యవసాయ నష్టాలపై ఎటువంటి అంచనాలు వేయలేదని, ట్రిబ్యునల్స్ ద్వారా సాధ్యమైనంత తొందరగా రాష్ట్రాల మధ్య వివాదాలు తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని కేంద్రమంత్రి బదులిచ్చినట్లు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

## మండలిని శాసించాలని బొత్స ప్రయత్నించడం హాస్యాస్పదం -: మంత్రి అచ్చెన్నాయుడు

-వైసీపీ నేతలపై అచ్చెన్నాయుడు ఫైర్

-పరిశ్రమల ఏర్పాటుపై ద్వంద్వ వైఖరి అంటూ విమర్శలు

-భూములే ఇవ్వకపోతే కంపెనీలు ఎలా వస్తాయని ప్రశ్న




వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ శాసనమండలిని శాసించాలని చూడటం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శించారు. గురువారం మండలిలో రాష్ట్ర అభివృద్ధిపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుపై వైసీపీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల పాలనలో ఒక్క కంపెనీని కూడా తీసుకురాలేకపోయిన వైసీపీ నేతలు, ఇప్పుడు కూటమి ప్రభుత్వం పరిశ్రమలు తీసుకొస్తుంటే బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు.పరిశ్రమలకు భూములే ఇవ్వకపోతే కంపెనీలు ఎలా వస్తాయని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. మంత్రి నారా లోకేశ్ గణాంకాలతో సహా సమాధానం ఇస్తుంటే, వినే ఓపిక లేక వైసీపీ సభ్యులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు.మన దేశానికి వస్తున్న ప్రతి వంద రూపాయల పెట్టుబడిలో 26 రూపాయలు ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయని, ఇదే తమ కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అచ్చెన్నాయుడు తెలిపారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలన్నా, రాష్ట్ర యువతకు ఉద్యోగాలు రావాలన్నా పరిశ్రమల స్థాపన అత్యవసరమని స్పష్టం చేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే, భవిష్యత్తులో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన వైసీపీ నేతలను హెచ్చరించారు.

# ఏపీలో సరికొత్త వైద్య సేవలు!

## అడవుల్లోని గిరిజన గ్రామాలకు 'సంజీవని' డ్రోన్లు..

సరైన రవాణా సదుపాయం లేని గ్రామాలకు ప్రాణదాతలుగా డ్రోన్లు

20 నిమిషాల్లోపే అత్యవసర మందుల సరఫరా

రెడ్ వింగ్ సంస్థతో కలిసి ఏపీ ప్రభుత్వం సరికొత్త సేవలు

గిరిజన ప్రాంతాల్లోని పేదలకు ఆధునిక వైద్య సేవలను చేరువ చేసే దిశగా సరికొత్త సాంకేతిక విప్లవానికి ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 'సంజీవని' మెడికల్ డ్రోన్ల పైలట్ ప్రాజెక్టును అల్లూరి సీతారామరాజు జిల్లాలో విజయవంతంగా నిర్వహించారు. వాగులు, వంకలు, కొండలు, కోనలు దాటుకుని ఆసుపత్రులకు వెళ్లే గిరిజన గ్రామాల ప్రజలకు ఇప్పుడు ఈ డ్రోన్లు ప్రాణదాతలుగా మారాయి. అల్లూరి జిల్లాలోని 2,191 గిరిజన గ్రామాలకు సరైన రవాణా సదుపాయాలు లేకపోవడంతో... అత్యవసర పరిస్థితుల్లో రోగులను, గర్భిణులను డోలీల ద్వారా కిలోమీటర్ల దూరం మోసుకెళ్లడం జరుగుతోంది. ఈ ప్రయాణంలో జరిగే ఆలస్యం వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోతుండటం కూడా తెలిసిందే. ఈ నేపథ్యంలో బెంగళూరుకు చెందిన రెడ్ వింగ్ సంస్థతో కలిసి డ్రోన్ల సేవలను కూటమి ప్రభుత్వం ప్రారంభించింది. ఆసుపత్రులకు వెళ్లడానికి గంటల సమయం



పట్టే ప్రాంతాలకు కేవలం 15 నుంచి 20 నిమిషాల్లోనే అత్యవసర మందులను డ్రోన్లు అందజేస్తాయి. ఇవి సాధారణ డ్రోన్ల మాదిరి కాకుండా... శాటిలైట్ ట్రాకింగ్ తో ఆటోమేటెడ్ సాఫ్ట్ వేర్ తో పనిచేస్తాయి. 5 కేజీల బరువున్న మెడిసిన్స్, వ్యాక్సిన్స్, బ్లడ్ ప్యాకెట్స్, పాము కాటు మందులను చేరవేయడమే కాకుండా, అక్కడి రోగుల రక్త నమూనాలను పరీక్షల కోసం తిరిగి ఆసుపత్రికి తీసుకొస్తాయి. దీనివల్ల సకాలంలో వైద్యులు చికిత్స అందించడం సాధ్యమవుతుంది. పాడేరు డిగ్రీ కాలేజీని ప్రధాన హబ్ గా చేసుకుని ఈ డ్రోన్ ఆపరేషన్లను నిర్వహిస్తున్నారు.

## శాసనమండలి నుంచి వైసీపీ వాకౌట్

విశాఖలో ఐటీ కంపెనీలకు 99 పైసలకే భూములు కేటాయించడంపై ఏపీ శాసనమండలిలో వాడీవేడి చర్చ జరిగింది. రియలెస్టేట్ కంపెనీలకు స్థలాలు ఎలా ఇస్తారంటూ వైసీపీ ప్రశ్నించింది. దీనిపై మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు వివరణ ఇచ్చారు. ఏపీకి కంపెనీలు రావడం వైసీపీకి నచ్చదని నారా లోకేశ్ విమర్శించారు. విశాఖలో ఎకో సిస్టమ్ తయారుచేయాలంటే పెద్ద కంపెనీలు రావాలని... అందుకే ఐదు కంపెనీలకు భూములు లీజుకిచ్చామని తెలిపారు. విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలను కల్పిస్తామని చెప్పారు.ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ... ఇతర రాష్ట్రాల్లో కోట్లు పెట్టి కంపెనీలు భూములు కొంటుంటే... విశాఖలో విలువైన భూములను అతి తక్కువ ధరకే అప్పగిస్తున్నారని విమర్శించారు. గీతం యూనివర్సిటీకి రూ. 5 వేల కోట్ల విలువైన భూములను ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఈ అంశంపై అధికార, విపక్షాల మధ్య వాగ్వాదం జరిగింది.



ప్రభుత్వం భూదోపిడీకి పాల్పడుతోందని బొత్స అన్నారు. గీతంకు భూముల కేటాయింపును నిరసిస్తూ సభ నుంచి వైసీపీ వాకౌట్ చేసింది. అనంతరం నారా లోకేశ్ మాట్లాడుతూ... వైసీపీకి వాకౌట్ చేయడం అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు. ఈ తలుపు నుంచి వచ్చి ఆ తలుపు నుంచి వెళ్లిపోవడం బొత్స సత్యనారాయణకు అలవాటేనని అన్నారు.



## తెలంగాణ పంచాయతీలకు శుభవార్త...

### కేంద్రం నుంచి రూ.387 కోట్లు విడుదల

**వారం క్రితం తొలి విడతలో రూ.259.63 కోట్లు విడుదల**

**రెండు విడతల్లో కలిపి రూ.646.46 కోట్ల నిధులు విడుదల**

**పెండింగ్‌లో ఉన్న మరో రూ.2,400 కోట్ల నిధులు**

తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు ఆర్థిక సంఘం రూ.387 కోట్ల నిధులు విడుదల చేసింది. వారం రోజుల క్రితం తొలి విడతగా రూ.259.36 కోట్లు విడుదల చేసింది. తాజాగా మరోసారి విడుదల చేయడంతో రెండు విడతల్లో కలిపి రూ.646.46 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసినట్టయింది.ఈ నిధులతో, గ్రామపంచాయతీల్లో పెండింగ్‌లో ఉన్న పనులకు, మౌలిక సదుపాయాల కల్పనకు ఊతం లభించనుంది. కేంద్రం నుంచి గ్రామ పంచాయతీలకు మరో రూ.2,400 కోట్ల నిధులు రావాల్సి ఉంది. గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడకుండా ఉండటానికి పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ మంత్రి సీతక్క కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో కేంద్రం నుంచి విడతలుగా నిధులు వస్తున్నాయి

సింహగర్జన
www.simhagarjana.com



# నాటి బ్రిటిష్ పాలనలో తెలుగు వారి బ్రతుకులు... నేటి నయా రాజకీయాల్లో మగ్గుతున్న బాధితులు



అవసరం అనేది మనిషిని ఎంతవరకు అయినా తీసుకు వెళ్తుంది. పేరు కోసమా, ఆర్థిక స్థితిగతుల కోసమా, లేదా శక్తి కోసం, ఏదైనా సరే...

బ్రిటిష్ పాలన మన భారతదేశంలో మొదలైనప్పటి నుంచి తెలుగువారి బ్రతుకులు ఆగమ్య గోచకంగా మారిపోయాయి. ద్రవ్యాలు, ముడి సరుకులు, గనులు, నిధులు ఇలా ఒక్కటేమిటి మన భారతదేశంలో లభ్యమయ్యే అద్భుతమైన భాండాగారాలన్నిటిని ఛేదించి, భారతీయులను హింసకు గురిచేసి, క్రూరంగా, హీనంగా ఆడవారిని, చిన్న పిల్లలను బా(బం)ధించారు.

కులాలుగా, మతాలుగా విభజించి, వర్ణ (వి)భేదాలను ఏర్పరచి, అధిక కులం దిగువ... కులం అనే వ్యత్యాసాన్ని అందించి వెళ్లారు. ఆ పాశ్చాత్య దేశాల ఆచరణలను, సంస్కృతిని ఇక్కడ వారిపై రుద్దిపోయారు అనడంలో అతిశయోక్తి లేదు.

బ్రిటిష్ పాలనలో తెలుగువారి బ్రతుకులు అధమ స్థాయికి దిగజారిపోయాయి. తినే తిండిపై, కట్టుకునే బట్టపై, బ్రతుకుతున్న బ్రతుకుపై కూడా పన్నులు విధించిన మహా ఘనులు ఆంగ్లేయులు. ఆర్థికంగా స్థిరపడటం కోసం అన్యాయంగా అక్రమాలకు పాల్పడి దేశాన్ని దోచుకుని, అనేక పడతుల శీలాన్ని కూడా దోచుకోవడమే కాకుండా, బంగారం పండించే మన భూమిపై ఆంగ్లేయుల అస్తిత్వాన్ని కూడా వదిలిపోయారు.

అప్పటికాలంలో అలా ఉంటే ఆంగ్లేయుల ఆలోచనల మాదిరిగానే ఉన్నాయి ఇప్పటి "రాజకీయ" కోణాలు.
వ్యవస్థను ప్రగతి బాటపై నడపాల్సిన నాయకులు, ముళ్ళబాటను పేర్చి ప్రజలను మానసికంగా కృంగతీస్తున్నారు. గత్యంతరం లేక ఓటేసి గెలిపిస్తే, వారి అవసరాలను తీర్చుకుని జనుల ఆక్రోధనలను కొంచెం కూడా గమనించడం లేదు. దేశానికి వెన్నెముక అయిన రైతుని సైతం వారి అవసరాలకు వాడుకుంటున్నారే తప్ప.. ఏనాడు వెనుతిరిగి ప్రజల బాగోగులు, గోడును చూసిన ప్రజానాయకుడే లేడు. ఓట్లు అడగడానికి ముందు నినాదాలతో దద్దరిల్లిన రోజులన్నీ, గెలిచిన తర్వాత నిందలు మోస్తున్న ప్రజల కన్నీళ్లుగా మారుతున్నాయి. ప్రభుత్వ వ్యవస్థ రాజకీయ వ్యవస్థతో చేయి కలిపి జనులను దేనికీ నోచుకోకుండా చేస్తున్నారు.
"గొంతు పెకిలించి అడిగినవాడు తదుపరి రోజున గోడకు ఫోటోలా వేలాడుతుంటే", రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులను వినియోగించుకునే అవకాశం సాధారణ మానవుడికి ఉంటుందా అసలు...!?
ఆకాశాన్ని తాకాలన్న కోరికలు అందరికీ ఉంటాయి. కానీ ఆకాశాన్ని దాటి అంతరిక్షాన్ని చేరుతున్న ఆర్థిక పన్నులు ఒక సామాన్య మధ్య తరగతి వాడి బ్రతుకును ఏ విధంగా మారుస్తుందో ఒక్కరు కాకపోతే ఒక్కరైనా పట్టించుకుంటున్నారా..!? గెలుపు ఓటముల మధ్య ఇరు పార్టీలు కొట్టుకోవడమే తప్ప, ఒక సామాన్య మానవుడి బ్రతుకు ఏ విధంగా ఉంటుందో, పన్నులను కట్టుకుంటూ, పరిస్థితులను దాటుకుంటూ, కన్నీటిని దిగమింగిన ఎన్ని కుటుంబాలు ఈ రాజకీయ వ్యవస్థకు బాధితులుగా మారుతున్నారో ఒక్క నాయకుడైనా గమనించాడా..!?
"ధైర్యం చేసి ప్రశ్నిస్తే", వెనక నిలబడాల్సిన జనాలే, వేలెత్తి చూపుతుంటే మన హక్కులను మనమే హరించుకుంటుంటే, ఇక రాజ్యాంగ పీఠిక ఎందుకు, రాజకీయ వ్యవస్థ ఎందుకు, ప్రభుత్వాల పరిపాలన ఎందుకు..!?
మారాల్సింది మనిషిగా మనమే...
మన అలవాట్లను, మన అవసరాలను, చూపించు కోగలిగితే, పోరాటం చేసి పరిస్థితులను మార్చుకోవాలన్న సంకల్పంతో ఉన్నట్లయితే, ఆ అంతరిక్షాన్ని కూడా ఆకాశం నుంచి దించి భూమిపై పెట్టగల సత్తా ప్రతి ఒక్క మానవుడి నర నరాల్లో రక్తమై ప్రవహిస్తుంది. మేల్కోవలసింది మనమే, మన భవిష్యత్తును రాసుకోవాల్సింది మనమే, మార్పు మన నుంచి మొదలైతేనే, ఏ వ్యవస్థ అయినా పరిపాలన అయినా, మానవుడికి ఆసరాగా నిలబడుతుంది.. అవసరాలు తీర్చే గనిగా వెలుగొందుతుంది...

రచన : పోలగాని భాను తేజశ్రీ

## వాలెంటైన్స్ డే వెనుక ఉన్న అసలు నిజం మీకు తెలుసా?

చల్లని సాయంత్రం.. పార్కులో ఒక యువజంట కూర్చుని ఉన్నారు. అబ్బాయి మోకాళ్లపై నిలబడి, ఒక అందమైన గిఫ్ట్ బాక్స్ తీసి, "ఔఅశ్రీశ్రీ ఎశీబ ఎవ ఎఎ ఋశ్రీవత్అఅవ?" అని అడిగాడు. అమ్మాయి సిగ్గుపడుతూ ఆ గిఫ్ట్ అందుకుంది. చుట్టుపక్కల అందరూ చప్పట్లు కొడుతున్నారు. కానీ, వారు ఇస్తున్న ఆ 'వాలెంటైన్' కార్డు అర్థం ఏంటో వారికి తెలుసా? ఆ పదం వెనుక ఉన్న త్యాగం, ఆ సంప్రదాయం వెనుక ఉన్న పాశ్చాత్య దేశాల చీకటి కోణం వారికి తెలుసా? చశృంగారంఒకకావ్యం
వాలెంటైన్స్ డే అసలు కథ ఇదే! (The Real Story of Valentine»s Day):
మిత్రులారా, ఐరోపా మరియు అమెరికా దేశాల్లో కొన్ని వందల ఏళ్ల క్రితం పెళ్లిళ్ల వ్యవస్థ పట్ల నమ్మకం ఉండేది కాదు. అక్కడ "Live`in Relationship»»» (పెళ్లి చేసుకోకుండా కలిసి ఉండటం) అనేది అనాదిగా వస్తున్న ఆచారం. ప్లేటో, అరిస్టాటిల్ వంటి గొప్ప మేధావులు కూడా స్త్రీలకు ఆత్మ లేదని, వారు కేవలం వస్తువులని భావించేవారు.
అటువంటి కాలంలో, దాదాపు 1500 ఏళ్ల క్రితం (478 ఙాణ), సెయింట్ వాలెంటైన్ అనే పాస్టర్ ఉండేవారు. ఆయన రోమ్ నగరంలో తిరుగుతూ ప్రజలకు ఒక గొప్ప విషయం చెప్పేవారు: "మృగాల్లా జీవించకండి, ఒక స్త్రీకి ఒకే పురుషుడు ఉండాలి. పెళ్లి చేసుకొని పవిత్రంగా జీవించండి" అని బోధించేవారు.
ఆ సమయంలో రోమ్ చక్రవర్తి క్లాడియస్ దీనిని తీవ్రంగా వ్యతిరేకించాడు. "మన సంస్కృతిలో పెళ్లి అనేదే లేదు, ఇది మన ఆచారాలను పాడు చేస్తోంది" అని భావించి, వాలెంటైన్‌ను జైల్లో పెట్టించాడు. చివరకు, 14 ఫిబ్రవరి 498 ఙాణ నాడు వాలెంటైన్‌కు ఉరిశిక్ష విధించారు. ఆయన మాటకు గౌరవమిస్తూ పెళ్లి చేసుకున్న జంటలు, ఆయన జ్ఞాపకార్థం ఈ రోజును జరుపుకోవడం మొదలుపెట్టారు.
మన దేశంలో దీని పరిస్థితి ఏంటి?
భారతదేశంలో పెళ్లి అనేది ఒక పవిత్ర సంస్కారం. ఇక్కడ పెళ్లి కాకుండా ఉండటమే ఆశ్చర్యం. కానీ ఈ రోజున మన యువత అర్థం తెలియకుండా »Will you be my Valentine» అని కార్డులు పంచుతున్నారు. దాని అసలు అర్థం "నన్ను పెళ్లి చేసుకుంటావా?" అని. కానీ అది తెలియక అమ్మకు, నాన్నకు, స్నేహితులకు కూడా ఇచ్చేస్తున్నారు. బహుళజాతి కంపెనీలు తమ వ్యాపారం కోసం మనల్ని తప్పుదోవ పట్టిస్తున్నాయి.
ప్రేమ దినోత్సవమా లేక వినాశనమా? (Warning for Youth):
పాశ్చాత్య సంస్కృతిని గుడ్డిగా అనుకరించడం వల్ల కలిగే అనర్థాలు:
అభివృద్ధి చెందిన దేశాల్లో 13-19 ఏళ్ల వయసులోనే లక్షలాది మంది బాలికలు గర్భవతులవుతున్నారు.
చశృంగారం
ఏటా లక్షల సంఖ్యలో అనాథ పిల్లలు పుడుతున్నారు.
చశృంగారంఒకకావ్యంఒకకావ్యం
లైంగిక వ్యాధులు (HIV, AIDS) యువతలో వేగంగా విస్తరిస్తున్నాయి.
స్వేచ్ఛా సంస్కృతి పేరుతో యువత డిప్రెషన్ మరియు ఒంటరితనంలోకి జారుకుంటున్నారు.
మనం ఏం చేయాలి? (The Better Way ` Matru`Pitru Pujan Diwas):
మన సంస్కృతికి విరుద్ధమైన ఈ ఆచారాల నుంచి మన యువతను కాపాడటానికి, 2006 నుండి ఫిబ్రవరి 14ను 'మాతృ-పితృ పూజన దివస్' గా జరుపుకోవాలని పిలుపునివ్వడం జరిగింది.



ఈ రోజున పిల్లలు తమ తల్లిదండ్రులకు పూజ చేసి, వారి ఆశీస్సులు తీసుకోవాలి.
తల్లిదండ్రులను ప్రేమతో హత్తుకోవాలి. ఇదే నిజమైన ప్రేమ వికాసం.
కామంతో కూడిన ప్రేమ వినాశనానికి దారి తీస్తుంది, తల్లిదండ్రులపై ఉండే ప్రేమ జీవితాన్ని ధన్యం చేస్తుంది.
ముగింపు: అనుకరణలో కూడా కాస్త ఆలోచన ఉండాలి. విదేశీ కంపెనీల మాయలో పడి మన పవిత్ర సంస్కృతిని మర్చిపోవద్దు. వాలెంటైన్స్ డే పేరుతో వికృతమైన వేడుకలు కాకుండా, మన మూలాలను గౌరవిస్తూ 'మాతృ-పితృ పూజన దివస్' జరుపుకుందాం.
ఈ సందేశాన్ని అందరికీ షేర్ చేయండి. మన సంస్కృతిని కాపాడుకుందాం!

## ఒకటో వార్డులో గులాబీ జెండా ఎగరడం ఖాయం

జోగిపేట్
మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసిన మన్నె చక్రపాణి విజయం ఖాయమని కాంగ్రెస్ డబ్బుల సంచులతో ఒక్క ఓటుకు 5000 రూపాయలు ఇచ్చిన కానీ ఓటర్లు మహనీయులు మాత్రం గత ప్రభుత్వం మాకు ఇచ్చిన డబల్ బెడ్ రూములు కళ్యాణ లక్ష్మి వంటి ఎన్నో సంక్షేమ పథకాలు సిసి రోడ్లు ఎన్నో సంక్షేమ పథకాలు ఇచ్చి మాకు ఆదుకున్నారని మేము కారు గుర్తుకు ఓటేసి చక్రపాణిని గెలిపించుకుంటామని ఓటర్లు ది మా వ్యక్తం చేస్తున్నారు.

## మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

జోగిపేట్)
ఆందోల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో కౌంటింగ్ కు సర్వం సిద్ధం చేసినట్లు ఆందోల్ జోగిపేట మున్సిపల్ కమిషనర్ తెలిపారు. కౌంటింగ్ విధులు నిర్వహించే సిబ్బంది ఉదయం 6 గంటలకు వీధిలో చేరాలని మధ్యాహ్నం 12 గంటల నాటికి పూర్తిస్థాయిలో ఫలితాలు ప్రకటిస్తామని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియను ఎన్నికల కౌంటింగ్ కేంద్రం పక్కనే నిర్వహిస్తామని ఆందోల్ జోగిపేట మున్సిపల్ కమిషనర్ తెలిపారు

## పొలంలో చేతికందే ఎత్తులో వేలాడుతున్న విద్యుత్ తీగలు

### -ప్రమాదాల నుండి కాపాడాలని రైతుల ఆవేదన

చేర్యాల,ఫిబ్రవరి13
సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలోని తోకల గట్టుమల్లయ్య,తోకల కొమురయ్య,దొండకాయల కిష్టయ్య,అబ్బు ప్రభాకర్,మండేపల్లి సారయ్య లకు చెందిన రైతుల వ్యవసాయ పొలాల దగ్గర చేతికందేలా విద్యుత్తు తీగలు వేలాడుతూ ప్రమాదానికి నిలయంగా మారాయని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నాటు వేస్తుంటే తీగలు తెగి పడడంతో రైతులు,కూలీల మీద పడే ప్రమాదం నుంచి తప్పించుకున్నామన్నారు.మధ్యలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి ప్రమాదాల నుండి కాపాడాలని విద్యుత్ అధికారులకు అనేకసార్లు మొరపెట్టుకున్నప్పటికీ పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మధ్యలో స్తంభం వేసి ప్రమాదం నుండి కాపాడాలని వేడుకున్నారు.

# స్నేహానికి నిదర్శనం

### - కష్టసమయంలో మిత్రునికి తోడైన తోటి విద్యార్థులు

### -మిత్రునికి ఆర్థిక సహాయం అందిస్తున్న తోటి విద్యార్థులు

నిజాంపేట, ఫిబ్రవరి 12
చిన్ననాటి నుంచి కలిసిమెలిసి చదువుకున్న స్నేహం కష్టసమయంలో మరింత బలపడుతుందనే విషయాన్ని తోటి విద్యార్థులు మరోసారి నిరూపించారు. మండల పరిధిలోని బచ్చురాజుపల్లి గ్రామానికి చెందిన తమ మిత్రుని తల్లి చిమ్మనమైన రాజవ్వ ఇటీవల అనారోగ్యంతో కన్నుమూయడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. మిత్రుని బాధను తమదిగా భావించిన తోటి విద్యార్థులు కలిసి దశదిశకర్మ కార్యక్రమాల నిర్వహణకు సహాయంగా రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మిత్రునికి ధైర్యం చెబుతూ, జీవితంలో ఎలాంటి పరిస్థితులు వచ్చినా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వారి ఈ చర్య గ్రామంలో మానవతా విలువలను ప్రతిబింబిస్తూ పలువురి ప్రశంసలు అందుకుంది.
ఈ కార్యక్రమంలో జీపీ స్వామి, చంద్రశేఖర్, లాజర్, మహేష్, బీరయ్య తదితరులు పాల్గొన్నారు



## పంచాయతీ భవనం కు భూమి పూజా

పుల్కల్ (ప్రతినిధి)
చౌటుకూరు మండలంలోని పోసన్పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చౌటకూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నత్తి దశరథ్ ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి , సి డి సి చైర్మన్ సుభాష్ రెడ్డి , చౌట్కూర్ ఎంపీడీవో శంకర్ పోసంపల్లి గ్రామ సెక్రెటరీ మండల నాయకులు ఈశ్వర్ గౌడ్ ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మణ్ చక్రియాల సర్పంచ్ అనసూయ రాజశేఖర్ వెంకట కిష్టాపూర్ సర్పంచ్ గణేష్ సరాపల్లి సర్పంచ్ పోచంపల్లి గ్రామ సర్పంచ్ రేణుక ఉప సర్పంచ్ రమేష్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ప్రభాకర్,వార్డు మెంబర్స్ గ్రామ పెద్దలు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవే రోడ్ బ్రిడ్జ్ పైన రెండు వైపుల లైట్లు ఏర్పాటు చేయాలి

పుల్కల్ (ప్రతినిధి)
చౌటకూర్ గ్రామ నేషనల్ హైవే రోడ్ బ్రిడ్జ్ పైన రెండు వైపుల లైట్లు ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ క్రిష్ణ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రామ గౌడ్ సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి. వార్డు మెంబర్లు జైపాల్ రెడ్డి. కొజ్జా లక్ష్మయ్య. ఎల్లేష్. గంగారాం బాలరాజు. మల్లేష్. అభిలాష్ డప్పు అశోక్. చక్రపాణి కరోబర్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పోస్టల్ ఉద్యోగిని సత్కరించిన సి.జి.హెచ్.ఎస్ డాక్టర్లు

గుంటూరు, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 12 : పోస్టల్ డిపార్ట్మెంట్ లో మూడున్నర దశాబ్దాలు విశేష సేవలందించి, ఉద్యోగ విరమణ చేసిన పోస్టల్ అసిస్టెంట్ దేసు సుబ్బారావును సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ (సిజిహెచ్ఎస్) డాక్టర్లు, ఉద్యోగులు సన్మానించారు. గురువారం నగరంపాలెంలోని సిజిహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో దేసు సుబ్బారావు దంపతులను సిజిహెచ్ఎస్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ టి.సిహెచ్.కోటేశ్వరరావు, సీనియర్ మెడికల్ ఆఫీసర్ కొండా నాగార్జున తదితరులు పట్టు శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ పోస్టల్ శాఖకు, సిజిహెచ్ఎస్ కు ఎంతో అవినాభావ సంబంధం ఉందన్నారు. గుంటూరు సిజిహెచ్ఎస్ ఏర్పాటుకు దేసు సుబ్బారావు ఎన్నో సహాయ సహకారాలు అందించారని కొనియాడారు. సీనియర్ మెడికల్ ఆఫీసర్ కె.నాగార్జున మాట్లాడుతూ పోస్టల్ శాఖ ఇచ్చిన ప్రోత్సాహం, సహకారంతోనే సిజిహెచ్ఎస్ వైద్యశాలలన్ని పోస్టల్ శాఖ భవనాల్లోనే కొనసాగుతున్నాయన్నారు. దేసు సుబ్బారావు మాట్లాడుతూ తనను సొంత స్టాఫ్ గా భావించి, ఘనంగా వీడ్కోలు చెబుతున్న సిజిహెచ్ఎస్ డాక్టర్లకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సిజిహెచ్ఎస్ లోకల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు గుమ్మడి సీతారామయ్యచౌదరి, ఉద్యోగులు అయోషా బేగం, సునీల్, పేరేశ్వరరావు, మురళీ, రామారావు, మక్బూల్, వెంకటేశ్వర్లు, రత్నరాజు, నందమణి తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల నిరసన

నందిగామ, సింహగర్జన ప్రతినిధి (లక్ష్మి), ఫిబ్రవరి 12 : దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నందిగామలో సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె విజయవంతమైంది. నందిగామ మున్సిపల్ కార్యాలయం నుండి పెద్ద ఎత్తున కార్మికులు, ఎన్జీవో ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన ప్రదర్శన నిర్వహించారు. గాంధీ సెంటర్, మెయిన్ బజార్, పాత బస్టాండ్ వరకు నిరసన ప్రదర్శన చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంగన్వాడీ వర్కర్స్, ఆశా వర్కర్స్, మధ్యాహ్న ఏజెన్సీ కార్మికులు, స్కూల్ శానిటేషన్ కార్మికులు, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం కార్మికులు, తిరుమలగిరి గ్యాస్ ఏజెన్సీ కార్మికులు, సీతారామ వంట




ఏజెన్సీ కార్మికులు, ఎపిఎన్జిఒ కార్మికులు, పెద్ద ఎత్తున పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు డి.వి.కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ లో కార్మిక, కర్షకులకు ఒక్క రూపాయి కేటాయించలేదన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు అంగన్వాడీ వర్కర్స్, ఆశా వర్కర్లకు కనీస వేతనాలు పెంచటం లేదన్నారు. లేబర్ కోడ్లు రద్దు చేయటానికి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కె.గోపాల్, ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ ఏరియా కార్యదర్శి శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు కర్రి వెంకటశ్వరావు, షేక్ హస్సన్, వల్లూరి రవిశేఖర్, సయ్యద్ ఖాసీం, లాల్ సాలయ్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు కె.సరళ, ఐ.వెంకట్రావమ్మ, ఆశ వర్కర్స్ యూనియన్ తిరుమల, మార్తమ్మ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సలికేటి నరేష్, మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ సుశీల, స్కూల్ శానిటేషన్ వర్కర్స్ లక్ష్మి, బిల్డింగ్ వర్కర్స్ హరి, సీతారామాంజనేయ వంట సంఘం లక్ష్మీనారాయణ, మౌళి, గ్యాస్ వర్కర్స్ యూనియన్ నాగేశ్వరరావు, ముఠా వర్కర్స్ ఆటో వర్కర్స్ పాల్గొన్నారు.

# కృపా చారిటబుల్ ట్రస్ట్ వారి ఉచిత మెడికల్ క్యాంప్




నందిగామ, సింహగర్జన ప్రతినిధి (లక్ష్మి), ఫిబ్రవరి 12 : కృపా చారిటబుల్ ట్రస్ట్ కడబూర ధ్వని మినిస్ట్రీస్ వారు చింతలపాడు పాస్టర్ ఎస్.ఆర్.కుమార్ ఆధ్వర్యంలో నందిగామ కె.ఎమ్.ఆర్ మరియు విజయవాడ స్వర హాస్పిటల్ డాక్టర్ జి.అవినాష్, ఆర్థో డాక్టర్ కిరణ్ భాషా మరియు డాక్టర్ సుకుమార్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించడం జరిగింది. ఈ క్యాంప్లో కె.రాంబాబు, పి.రాజరత్నం, సుధాకర్ మొదలగువారు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు వారికి తమ కృతజ్ఞతలు తెలిపారు. కృప చారిటబుల్ ట్రస్ట్ కడబూర ధ్వని మినిస్ట్రీస్ చింతలపాడు పాస్టర్ ఎస్.ఆర్.కుమార్ అలాగే 200 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగినది.





# ఓంకారేశ్వర స్వామి మొదటి వార్షికోత్సవానికి హాజరైన కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యుడు కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 12 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారామరం డివిజన్ పరిధిలోని హెచ్ఏఎల్ కాలనీలో ఉన్నటువంటి ఓంకారేశ్వర స్వామి మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు స్థానిక మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ఆ శివపార్వతులకు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓంకారేశ్వర స్వామి మొదటి వార్షికోత్సవం హాజరవ్వడం సంతోషమని, ఆ ఓంకారేశ్వర స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించిన స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శివగౌరీశెట్టి, దత్తాత్రేయ స్వామి, రాజగోపాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పిస్తాం

.ప్రస్తుతం రాష్ట్రంలో పనిచేస్తున్న నాలుగు క్యాంపస్‌లకు అవసరమైన నిధుల వివరాలను మంత్రి సభకు తెలియజేశారు. నూజివీడు క్యాంపస్‌లో పనులు పూర్తి చేయడానికి రూ.60 కోట్లు, అరకు వ్యాలీలో నిర్మాణాలకు రూ.40 కోట్లు అవసరమని అంచనా వేశామన్నారు. అదేవిధంగా, ఒంగోలు క్యాంపస్‌కు రెండు దశల్లో కలిపి రూ.600 కోట్లు, శ్రీకాకుళం క్యాంపస్ పనులు పూర్తి చేయడానికి రూ.300 కోట్ల వరకు నిధులు అవసరమవుతాయని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం శాశ్వత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు చదువు మధ్యలో తాత్కాలిక అకాడమీల కోసం వేర్వేరు జిల్లాలకు వెళ్లాల్సి వస్తోందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఏ జిల్లాలో ట్రిపుల్ ఐటీ చదివే విద్యార్థులు అక్కడే తమ కోర్సును పూర్తి చేయాలన్నదే తమ ప్రభుత్వ ఆలోచన అని లోకేశ్ స్పష్టం చేశారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చి, శాశ్వత సౌకర్యాలను ఏర్పాటు చేసి, విద్యార్థులు చేరిన క్యాంపస్‌లోనే చదువు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఇదే సమయంలో, పుట్టపర్తిలో కొత్త ట్రిపుల్ ఐటీ ఏర్పాటు చేసే అవకాశంపై ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిచ్చారు. ఈ ప్రతిపాదనపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించి, తగిన పరిశీలన అనంతరం తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన సభకు హామీ ఇచ్చారు.

# ఏపీ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా బాలాజి మెడమల్లి బాధ్యతల స్వీకరణ

అమరావతి

అమరావతి:ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం అదనపు న్యాయమూర్తిగా బాలాజి మెడమల్లి గురువారం బాధ్యతలు స్వీకరించారు.హై కోర్టు మొదటి కోర్టు హాల్ లో గురువారం ఉదయం జరిగిన కార్యక్రమంలో అదనపు న్యాయమూర్తిగా బాలాజి మెడమల్లి చేత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ప్రమాణ స్వీకారం చేయించారు.అదనపు న్యాయమూర్తి బాలాజి మెడమల్లి వైయస్సార్ కడప జిల్లా రాజంపేటలో జన్మించారు. హైదరాబాద్ లో న్యాయ శాస్త్ర విద్యను పూర్తి చేసుకున్న ఆయన న్యాయవాది గూడపాటి వెంకటేశ్వరరావు వద్ద జూనియర్ గా ప్రాక్టీస్ ప్రారంభించారు.2004 నుండి 2006 వరకు ఏజీపీగా పనిచేశారు.2018లో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ గా సేవలందించారు.

ఈకార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు,అదనపు సాలిసిటర్ జనరల్ చల్ల ధనంజయ,అడ్వకేట్ జనరల్ డి. శ్రీనివాస్,బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకానాథ్ రెడ్డి,హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్, పలువులు రిజిస్ట్రార్లు, బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఆర్థిక సహాయం

**- యువ నాయకులు సతీష్ నాయుడు**




కౌతాళం మండలంలోని హాల్వి గ్రామంలో మరియు గుడికంబాలి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత అపరమేధావి అయిన డా"బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు గ్రామ పెద్దలకు 20వేల ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమములో చిన్న సిద్దయ్య, గోపాల్ నాయక్, రేణప్ప, గుడిసిలి గోపాల్, రాజు, చిన్న, కురువ నాగేష్, సోము తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ నెయ్యి దోషులను కఠినంగా శిక్షించాలి

**-మిన్నల్ రవి,డా.యం.ఉమేష్ రావు**

శ్రీకాళహస్తి.

గత వైసిపి ప్రభుత్వ హయాంలో హిందూ దేవాలయాలకు మరియు ధార్మిక సంస్థలకు రసాయనాలతో కూడిన కల్తీ నెయ్యిని సరఫరా చేసి, మహాపచారానికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని తెలుగుదేశం పార్టీ వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి మరియు తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు విజ్ఞప్తి చేశారు.

కోట్లాది మంది హిందువుల మనోభావాలను దెబ్బ తినేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ దేవాలయాలలో ప్రసాదాల తయారీకి కల్తీ నెయ్యిని సరఫరా చేసి పరమపవిత్రంగా భావించే లడ్డూ తదితర ప్రసాదాలను కల్తీ చేయడం అంత్యంత బాధాకరమని... క్షమార్హం కాని నేరం, మహాపాపం అని ఆవేదన వ్యక్తం చేశారు.

గత వైసిపి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న శ్రీకాళహస్తి, కాణిపాకం మరియు ద్వారకా తిరుమలలోని దేవాలయాలకు కూడా తిరుమలకు కల్తీ నెయ్యి సరఫరా చేసిన వైష్ణవి డెయిరీ నుంచే నెయ్యి లాంటి అత్యంత ప్రమాదకరమైన రసాయన మిశ్రమాలను సరఫరా చేసినట్లు సిట్ విచారణ నివేదికలో పేర్కొనడం తీవ్రమైన ఆవేదనకు గురిచేస్తున్నదని తెలిపారు.

శ్రీకాళహస్తి ఆలయానికి 2022-24 మధ్యకాలంలో వైష్ణవి బ్రాండ్ నెయ్యిని సరఫరా చేసిన సుమిత్ర ట్రేడర్స్ మరియు వినాయక ఏజెన్సీస్ వారి కల్తీ నిర్వాకాన్ని అటు భక్తులు గాని, ఇటు ఆలయ పోటు సిబ్బంది గాని అధికారులకు తెలియజేసే ప్రయత్నాలను పాలకులు ఎప్పటికప్పుడు తొక్కి పెట్టి, తీవ్రమైన ఆధ్యాత్మిక ద్రోహానికి పాల్పడ్డారని ఆరోపించారు.

శ్రీకాళహస్తి ఆలయానికి కల్తీ నెయ్యి సరఫరా చేసినట్లు సిట్ విచారణలో బహిర్గతం అయినందున, దీనికి కారకులైన కల్తీ నెయ్యి సరఫరా గుత్తేదారు సుమిత్ర ట్రేడర్స్ మరియు వినాయక ఏజెన్సీస్ వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దేవాలయాలకు కల్తీ నెయ్యి సరఫరా చేయడానికి గుత్తేదారులకు సహకరించిన నాటి ధర్మకర్తల మండలి పైన, అలాగే కార్యనిర్వాహక అధికారుల పైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో జరిపిన ఆర్థిక లావాదేవీ లపై సుప్రీంకోర్టు నియమించిన సిట్ తమ విచారణలో “జగన్ కల్తీ ముఠా“ హవాలా వ్యవహారం వెలుగులోకి రావటంతో, కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ రంగంలోకి దిగిందని, దీని ద్వారా కల్తీ నెయ్యి అసలు సూత్రధారులు బయటకు వస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు బాలసుబ్రహ్మణ్యం, తిరుపతి పార్లమెంటు బిసి విభాగం నాయకులు గంగనపల్లి రమేష్,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా “అలా జరిగిన కథ“ చిత్ర తొలి ప్రెస్ మీట్





హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 12 : ఎపిఆర్ సినీ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై రేణుక శ్రీనివాస్ నిర్మాతగా ప్రభు సూర్య దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం అలా జరిగిన కథ. కెవి గోలంధర్ సినిమాటోగ్రఫీ చేసిన ఈ చిత్రానికి మహావీర్ సంగీతాన్ని అందించగా కొండవీటి రవి కుమార్ ఎడిటర్ గా పని చేశారు. విజయ్, శీతల్ భట్ జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో చిత్రం శ్రీను, రవి వర్మ, శివ రెడ్డి, బిగ్ బాస్ ఫేమ్ జ్యోతి, జబర్దస్త్ రాజమౌళి తదితరులు కీలకపాత్రలు పోషించారు. నటుడు చిత్రం శ్రీను మాట్లాడుతూ అందరికీ నమస్కారం. ఈ సినిమాకు నాకు చాలా అనుబంధం ఉంది. దర్శకుడు సూర్యకు సినిమాలపై మంచి అవగాహన ఉంది. మంచి కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ సినిమాకు సంబంధించి కొన్ని బాధ్యతలు నాకు అప్పగించినప్పుడు నేను కొంత మంది నటీనటులతో, టెక్నీషియన్స్ తో మాట్లాడటం జరిగింది. తక్కువ బడ్జెట్ లో మంచి కంటెంట్ ఉన్న చిత్రాన్ని మీ ముందుకు తీసుకొని రాబోతున్నారు. మీడియా వారు అంతా ఈ సినిమాకు సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. అలాగే సినిమాలో నేను మంచి పాత్ర చేశాను. ఈ సినిమా ద్వారా దర్శక నిర్మాతలకు మంచి పేరు వస్తుంది. నిర్మాత రేణుక గారు సినిమాకు ఎంతో సపోర్ట్ చేశారు అన్నారు. నటుడు రవి వర్మ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ ధన్యవాదాలు. నన్ను ఈ సినిమాలోకి తీసుకుని వచ్చింది చిత్రం శ్రీను. కొత్తగా చేయాలంటే అది థ్రిల్లర్ జోనర్ లో మాత్రమే. కథ విన్నప్పుడు నాకు బాగా నచ్చింది. సినిమా చేసిన తర్వాత ఫుటేజ్ చూసి ఆశ్చర్యపోయాను, అంత అద్భుతంగా అనిపించింది. సినిమాలో చూపించిన ఫ్రేమ్స్, సినిమా వెళ్తున్న విధానం బాగా నచ్చాయి. నాకు ఈ అవకాశం రావడానికి కారణం అయిన శ్రీను, దర్శక నిర్మాతలకు థాంక్స్. విజయ్ కు ఈ సినిమా మంచి మార్క్ గా ఉండిపోతుంది. నాతో నటించిన నటీనటులకు థాంక్స్. అందరూ ఈ సినిమాకు మంచి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. జబర్దస్త్ రాజమౌళి మాట్లాడుతూ మా సినిమా నటీనటులకు, చిత్ర బృందం వారికి, మీడియా వారికి నమస్కారం. నాకు దర్శకుడు ప్రభు సూర్య అంటే ప్రత్యేక అభిమానం. సినిమాలో నా పాత్ర ప్రత్యేకంగా ఉండబోతుంది. కథ కూడా చాల కొత్తగా ఉంటుంది. అందరూ ఈ సినిమాను చూసి ఆశీర్వదించాలి అని కోరుకుంటున్నాను అన్నారు. బిగ్ బాస్ ఫేమ్ జ్యోతి మాట్లాడుతూ అందరికీ నమస్కారం. ఈ సినిమాలో నేను పోలీస్ అధికారిగా నటించాను. నేను ఈ సినిమాలో నటించడానికి కారణం చిత్రం శ్రీను, మా ప్రయాణం సంవత్సరాల నాటిది. మమ్మల్ని తెరపై బాగా చూపించిన డిఓపి గారికి థాంక్స్. నాకు వచ్చిన పాత్రకు నేను న్యాయం చేశాను. సినిమాలో హీరోగా నటించిన విజయ్ కు ఆల్ ది బెస్ట్. ఈ సినిమా త్వరలో థియేటర్ లో విడుదల కానుంది. చిత్ర బృందం అందరికీ ఆల్ ది బెస్ట్ అన్నారు. సంగీత దర్శకుడు మహావీర్ మాట్లాడుతూ నాకు తొలిగా ఈ సినిమాలో అవకాశం వచ్చేలా చేసిన శ్రీనుకి, ఈ సినిమా దర్శక నిర్మాతలకు, నటీనటులకు థాంక్స్. సినిమా చాలా బాగా వచ్చింది. అందరూ ఈ సినిమాకు సపోర్ట్ అందించవలసిందిగా కోరుకుంటున్నాను అన్నారు. డిఓపి కెవి గోలంధర్ మాట్లాడుతూ ఈ సినిమా కోసం అందరు చాలా కష్టపడ్డారు. సినిమా చిత్ర బృందం అందరికీ థాంక్స్ అన్నారు. హీరో విజయ్ మాట్లాడుతూ అందరికీ నమస్కారం. నన్ను ఈ సినిమాలో ఎంకరేజ్ చేసిన చిత్ర బృందం వారికి అందరికీ థాంక్స్. మాకు ఈ సినిమాలో మంచి సపోర్ట్ ఇచ్చిన నిర్మాతలకు కృతజ్ఞతలు. అందరూ ఈ సినిమాను ఆదరించవలసిందిగా కోరుకుంటున్నాను అన్నారు. నిర్మాత రేణుక శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ ధన్యవాదాలు. ఇది మా బ్యానర్ నుండి వస్తున్న తొలి చిత్రం అలా జరిగిన కథ తొలి ప్రెస్ మీట్. సూర్య గారు నాకు సినిమా కథ చెప్పినప్పుడు మంచి సక్సెస్ అవుతుందని నమ్మకంతో కథకు కనెక్ట్ అయ్యాను. సినిమాలో నటించిన నటీనటులు అలాగే సినిమా కోసం పని చేసిన సాంకేతిక నిపుణులు చాలా బాగా చేశారు. సినిమా కోసం చాలా కష్టపడ్డారు. వీరు అందరూ మా కొత్త బ్యానర్ కు బాగా సపోర్ట్ చేశారు. ముఖ్యంగా చిత్రం శ్రీను ముందుండి నడిపించారు. విజయ్ ఈ సినిమాలో కొత్త నటుడిలా అనిపించారు, ముందు ముందు మరిన్ని మంచి సినిమాలలో నటిస్తారు. జ్యోతి, వర్మ పాత్రలు చాలా కొత్తగా ఉంటాయి. సూర్య గారికి ప్రత్యేక ధన్యవాదాలు. మీడియా వారు అందరూ మా సినిమాకు సపోర్ట్ చేసి మా నూతన బ్యానర్ ను ఎంకరేజ్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. దర్శకుడు ప్రభు సూర్య మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ నమస్కారం. సినిమా ముందుగా చేద్దాం అనుకున్నప్పుడు నా శ్రేయోభిలాషి అయిన శ్రీనుకి చెప్పినప్పుడు ఆయన నన్ను నిర్మాతకు పరిచయం చేశారు. ఆమెకు చాలా నచ్చి ఓకే చేశారు. ఈ సినిమాలో నటించిన నటీనటులు అందరూ నచ్చి ఓకే చేశారు. వారి పాత్రలు ఈ సినిమాలో కొత్తగా ఉంటున్నాయి. దానికి వారు అంత మరింత బాగా కనెక్ట్ అయ్యారు. సినిమాకు పని చేసిన సాంకేతిక నిపుణులు అందరూ చాలా కష్టపడి పనిచేశారు. అందరికీ థాంక్స్. మా సినిమాను అందరూ సపోర్ట్ చేయవలసిందిగా కోరుకుంటున్నాము అంటూ ముగించారు.

నటీనటులు : విజయ్, శీతల్ భట్, చిత్రం శ్రీను, రవి వర్మ, శివ రెడ్డి, బిగ్ బాస్ ఫేమ్ జ్యోతి, జబర్దస్త్ రాజమౌళి తదితరులు.

సాంకేతిక నిపుణులు :
దర్శకుడు : ప్రభు సూర్య
నిర్మాత : రేణుక శ్రీనివాస్
బ్యానర్ : ఎపిఆర్ సినీ క్రియేటివ్ వర్క్స్
డీఓపీ : కెవి గోలంధర్
ఎడిటర్ : కొండవీటి రవి కుమార్
సంగీత దర్శకుడు : మహావీర్
ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు : చిత్రం శ్రీను, ఎం లక్ష్మణ్ బాబు, శీలం ప్రణయ్ కుమార్ రెడ్డి
కోరియోగ్రఫీ : రాజు మాస్టర్
ఫైట్స్ : అజయ్
పబ్లిసిటీ డిజైన్స్ : సబేర్ అలీ
పిఆర్వో : మధు విఆర్

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యస్. వి. మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైస్ చైర్మన్ నజీర్. సోషల్ మీడియ. అధ్యక్షులు షరీఫ్

ఎమ్మిగనూరు ఫిబ్రవరి 12
కర్నూలు జిల్లా అధ్యక్షులు యస్.వి. మోహన్ రెడ్డి ని ఎమ్మిగనూరు మునిసిపల్ వైస్ చైర్మన్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్ మర్యాదపూర్వకంగా కలుసుకుని, ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులుపార్టీ బలోపేతం, కార్యకర్తల ఐక్యత, భవిష్యత్ కార్యాచరణపై సవివరంగా చర్చించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మిగనూరు పట్టణ 15వ వార్డు ఇంచార్జ్ శ్రీ సయ్యద్ ఫయాజ్ ఎమ్మిగనూరు నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు నాయక్ యండి షరీఫ్ తదితర నాయకులు పాల్గొన్నారు.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిదిశగాతీసుకోవాల్సిన చర్యలపై విలువైన సూచనలు అందించిన జిల్లా అధ్యక్షులు శ్రీ యస్.వి. మోహన్ రెడ్డి కి వారుహృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## తిరుమల ప్రీమియర్ లీగ్ ఘనంగా ప్రారంభం

### -ముఖ్య అతిథిగా హాజరైన టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి




మూడు తరాల తిరుమలను కలిపేందుకు అందరూ కలుద్దాం-తీపి జ్ఞాపకాలను పంచుకుంటాం అనే సంకల్పంతో తిరుమల కు సంబంధించిన స్థానికులు అందరూ ఏకమయ్యారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి గురువారం మూడు తరాలకు చెందిన స్థానికులు తిరుపతిలోని తుమ్మలగుంట మైదానానికి విచ్చేసి పండుగ వాతావరణంలో టోర్నీని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి ప్రారంభించారు. దాదాపు 14 టీమ్ లు టి పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్నారు. ఈ ముఖ్యఅతిథిగా విచ్చేసిన అదనపు ఈవో తిరుమలలో ఎప్పుడు భక్తులతో మమేకమయ్యే స్థానికులు ఆటవిడుపుగా ఈ కార్యక్రమం నిర్వహించడం శుభ పరిమాణం అన్నారు ఈ నిర్వహణ చేపడుతున్న ఆర్గనైజర్స్ కు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు స్థానికులతో పాటు కొంత సమయం ఆయన కూడా క్రికెట్ ఆడుతూ అందరిని ఉత్సాహపరిచారు మూడు రోజులకు నిర్వహించే ఈ కార్యక్రమం లో స్థానికులు డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, శ్రీధర్ వర్మ, రాజు యాదవ్, ఆర్ వి గిరి, బద్దల సురేష్, త్యాగరాజులు, కే.ఎం.చంద్ర, కొయ్యల శ్రీనివాస్, ఎం.వేలాయుధం, ఆవుల బాలసుబ్రమణ్యం, ఇతర తిరుమల స్థానికులు పెద్ద ఎత్తున కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.


## చేతి వృత్తిదారుల సమస్యలపై కర్నూలు జిల్లా కౌన్సిల్ సమావేశం

**ముఖ్య అతిథులు గా సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య సహాయ కార్యదర్శి లెనిన్ బాబు....**



పత్తికొండ
పత్తికొండ: కర్నూలులో శుక్రవారం నాడు సిపిఐ భవనం నందు చేతివృత్తిదారుల సమాఖ్య సమావేశం జరుపుకుంటున్నాము రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 56 కుల వృత్తుల కార్పొరేషన్లను ఏర్పాటు చేసి నిధులు కేటాయించకుండా మోసం చేసినదని నేను అధికారంలోకి వస్తే మెరుగైన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని చేతి వృత్తిదారులకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరములు గడిచిన అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందింది రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను చేతురుక్తిదారులందరికీ వర్తింప చేయాలని ఈ కౌన్సిల్ సమావేశంలో చర్చించుకుని ముందుకు పోవడానికి ఈ సమావేశం జరుపుకుంటున్నాం ఈ సమాసానికి ముఖ్య అతిథులుగా చేతి వృత్తిదారుల సమైక్య రాష్ట్ర కార్యదర్శి,, కే రామాంజనేయులు సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లెనిన్ బాబు పాల్గొనడం జరుగుతుంది ఈ సమావేశాన్ని ప్రాధాన్యత గుర్తించుకొని కౌన్సిల్ సభ్యులు పాల్గొనాలని చేతి వృత్తిదారుల సమాఖ్య కర్నూలు జిల్లా కార్యదర్శి ఎం కారన్న కౌన్సిల్ సభ్యులను పాల్గొనాలని విజ్ఞప్తి చేయడం జరిగినది.

## ఎల్ ఐ సి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె విజయవంతం.



ఎమ్మిగనూరు : ఫిబ్రవరి 12 కేంద్రంలోని పాలక ప్రభుత్వాలు ఎల్ఐసి నిర్వీర్యం చేయడానికి కుట్రలను తిప్పికొడతామని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఏఐఐఈఏ) యూనియన్ బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు రమేష్, విజయ్ కుమార్, లీ యా పి గౌరవ అధ్యక్షులు కాకి రమేష్ , అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మెలో భాగంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత్ బంద్ కి పిలుపు ఇచ్చిన సందర్భంగా మన లియాఫీ,డెవలప్మెంట్ ఆఫీసర్స్ యూనియన్ మద్దతు తెలిపినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. పాలసీ హోల్డర్లకు, ఏజెంట్లకు, ఉద్యోగస్థులపై తీసుకున్న వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ, ఏఐఐఈఏ మోడీ ప్రభుత్వము కు వ్యతిరేకంగా చేస్తున్నటువంటి బంద్ కు లియాఫీ ఏజెంట్ల యూనియన్ ఎల్లవేళలా మద్దతుగా నిలుస్తామని లియాఫీ ప్రెసిడెంట్ బైటింటి ప్రభాకర్ రెడ్డి ,లియాఫీ ట్రెజరర్ వీరేష్, ప్రసాద్ స్వామి, వైస్ ప్రెసిడెంట్ వా. ప్రభాకర్, జోనల్ లీడర్, నాగన్న, సోమశేఖర్, ఈరన్న గౌడ్.మాదుగుండు ఈరన్న మద్దతు తెలిపారు. విదేశాల నుంచి పెట్టే ప్రత్యక్ష పెట్టుబడులపై నియంత్రణ చేయాల్సినటువంటి ఆవశ్యకముందన్నారు. ఇన్సూరెన్స్ కంపెనీలపై ఒత్తిడి లను తగ్గించి, పాత పెన్షన్ విధానాన్ని ప్రవర్తించాలని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎమిగనూర్ బ్రాంచ్ సిబ్బంది లీ యా పి నాయకులు, ఏజెంట్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

Published and Owned by Yandra Sri Veera Venkata Suneel Kumar, Door No : 14-1-52, Beside Union Bank of India, Main Road, Pithapuram, Kakinada District, AP, Pin : 533450. Cell - 9966655091. Registration No : AP-03-0000025, Email ID : kumarjournalist555@gmail.com, Editor : Dr Suneelkumar Yandra, Chief Editor : Maddirala Roja, www.simhagarjana.com